1970 మార్చి 16 న శాసనసభకు సమర్పించిన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ నివేదిక ఈ కుంభకోణాన్ని బహిర్గతం చేసింది. నాడు వ్యవసాయ మంత్రిగా ఉన్న శ్రీ తిమ్మారెడ్డి తన వ్యక్తిగత ప్రయోజనాలతో వ్యవహరించారని పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఏకగ్రీవంగా అభిప్రాయపడింది.

ప్రజాధనంఇంత పెద్ద మొత్తంస్వాహా చేసినఉదంతాన్ని కేంద్ర నేరపరిశోధక శాఖ దర్యాప్తుకు అప్పగించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక పట్టాన అంగీకరించలేదు. కేంద్రం ఒకటికి రెండుసార్లు ఒత్తిడి తీసుకురావలసి వచ్చింది. ఎట్టకేలకు సి. బి. ఐ. దర్యాప్తుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది అదే సమయంలో తమ గూఢచారిశాఖ కూడా దర్యాప్తు కొనసాగిస్తుందని ప్రకటించింది.

శ్రీ తిమ్మారెడ్డి వ్యవసాయ మంత్రిగా వుండగా అనేక అక్రమాలు, అవకతవకలు జరిగాయి. మిశ్రమ ఎరువుల కంపెనీలు వున్నవా? లేవా? అని విచారించకుండానే లైసెన్సులు మంజూరు చేశారు డైరెక్టర్ మంజూరు చేయవలసిన ఉత్తర్వులను తానే స్వయంగా జారీ చేశారు. ఆ ఉత్తర్వులను డైరెక్టరుకుగాక డిప్యూటీ డైరెక్టర్‌కు పంపాడు.

కడపజిల్లా ఎరువుల పంపిణీలో లక్షల రూపాయల ధనం దుబారా అయినట్లు, అందులో శ్రీ తిమ్మారెడ్డికి ప్రత్యక్ష సంబంధం వున్నట్లు లోగడే వెల్లడైంది. పశ్చిమ గోదావరిజిల్లాలో పేద రైతులను భూములనుండి తొలగించి వాటిని భూస్వాములకు కట్టబెట్టిన ప్రబుద్ధుడీయనే.

ఇటువంటి వ్యక్తికి ఎరువుల రవాణా కుంభకోణంతో సంబంధం వున్నట్లు పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డా ఆయన్ను అధికార హోదాలోనే కొనసాగిస్తూ దర్యాప్తు జరపడంవల్ల న్యాయం జరగదు. సాక్ష్యాలను మాఫీ చేయడం, అధికారులను బెదిరించటం సహజం.

"పెద్ద ఎలుకుబడిగల వ్యక్తిని నేర పరిశోధన జరుగుతుండగా శైలిపై విడుదల చేయటం పరిశోధనకు ఆటంకం కలిగిస్తుందని, ఆ వ్యక్తి తనపలుకుబడిని ఉపయోగించి సాక్ష్యాలనుమాఫీ చేయగలడని," సంక్షేమ నిధి కుంభకోణంలో నిందితుడుగా అరెస్టు చేయబడ్డ ఠాకూర్, వి. హరిప్రసాద్‌కు బెయిలు నిరాకరిస్తూ న్యాయమూర్తి చెప్పిన మాటలుమావాదననుధృవీకరిస్తున్నాయి.

ఎరువుల రవాణాకు సంబంధించి జరిగిన అక్రమ చెల్లింపుల్లో కొన్ని శ్రీ తిమ్మారెడ్డి ఉత్తర్వుపైనే జరిగాయని ఆరోపణలు వచ్చినట్లు కేంద్ర ఆహార మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ రాజ్యసభలో చెప్పారు.

కనుక ప్రభుత్వంలో ఎలుకుబడిగల మంత్రి అధికారంలో కొనసాగడం నిష్పాక్షికమైన దర్యాప్తులకు తోడ్పడదు. వెంటనే తిమ్మారెడ్డిని మంత్రి మండలినుండి తొలగించవలసిందిగా ముఖ్యమంత్రిని ఆదేశించాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

భూస్వాములచే అక్రమంగా భూముల అమ్మకం

తూర్పు గోదావరిజిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్త సమావేశం హెచ్చరిక

(విశాలాంధ్ర విలేకరి)

అంబాజీపేట, జూన్ 7

భూకమతాల పరిమితి చట్టానికి సంబంధించిన సవరణను శాసనసభ ఆమోదించి వుంది. ఈసవరణ అనుసరించి లోగడ మునహాయించబడిన తోటభూములు, పచ్చిక బీళ్ళు, వ్యవసాయ పొలాలు కూడా ఇప్పుడు భూపరిమితి చట్టపు పరిధుల్లోనికి తీసుకురాబడ్డాయి. సవరణ అమలులోనికి రావడానికి ముందుగానే ఇలు పక్కబెట్టుకొందామనే ఉద్దేశంతో భూస్వాములు లక్షలాది ఎకరాలు అమ్మకాలు ప్రారంభించారు.

భూస్వాములు జరిపే అక్రమ అమ్మకాలను రద్దుచేస్తూ సవరణతో కూడిన చట్టం అమలులో వచ్చేలా చర్యలు తీసికొని ఆ భూములను పేద రైతులకు పంచడానికి ఎంపిక చేయాలని తూర్పు గోదావరిజిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తల విస్తృత సమావేశం ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

తూర్పు గోదావరిజిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తల విస్తృత సమావేశం మే 30 వ తేదీన అంబాజీపేటకు చెందిన నాగాబత్తులవారిపేటలో జరిగింది జిల్లా సంఘాధ్యక్షుడు శ్రీ బమిడి నారాయణమూర్తి అధ్యక్షతవహించారు జిల్లాలోని వివిధ తాలూకాలనుండి దాదాపు 100మంది ముఖ్య కార్యకర్తలు హాజరయ్యారు. సమావేశ ప్రారంభంలో ఇటీవల తిరుపతి కాల్పులలో మృతిచెందిన ఉద్యోగులు, బంగ్లాదేశ్ మృతవీరులు, పాతెం గ్రామం వద్ద లారీ దుర్ఘటనలో అసువులుబాసినవారి మృతిపట్ల సంతాపాన్ని తెలుపుతూ తీర్మానం ఆమోదించబడింది. యాంత్రీకృత వ్యవసాయం, వ్యవసాయంలో ప్రవేశిస్తున్న పెట్టుబడిదారీ విధానం మున్నగు పరిణామాల దృష్ట్యా నూతన పరిస్థితులకనుగుణంగా వ్యవసాయ కార్మికుల కూలి రేట్లు, కాంట్రాక్టు లేబర్ పద్ధతి, లంక సొసైటీలపట్ల అవలంబించదగిన వైఖరి, భూపోరాట కార్యక్రమం మున్నగు అంశాలపై జిల్లాలో ఏర్పడిన పరిస్థితిని సావకాశంగా చర్చించే అవకాశాన్ని రాష్ట్ర నాయకుడు శ్రీ భూపతి వెంకట సత్యన్న సమావేశంలో ప్రవేశపెట్టారు.

దీనిపై జరిగిన చర్చలో శ్రీయుతులు నీతిపూడి గణపతిరావు, చిట్టాడి చిన్న, మేడిశెట్టి సత్తిరాజు, ఉండ్రు నరసింహమూర్తి, గోవిందు, టి. సత్యనారాయణ, వీరగంట గంగాధరరావు ప్రభృతులు పాల్గొన్నారు. చర్చల మధ్యలో ప్రతిపాదించిన ప్రాథమికోద్దేశ్యాన్ని జిల్లా కమ్యూనిస్టు నాయకుడు శ్రీ అల్లూరి వెంకట్రామరాజు వివరించగా, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ దేవదానం చర్చ సరళిని సమీక్షించారు.

ప్రస్తుత పరిస్థితులకనుగుణ్యంగా జిల్లాలో రు. 6 కనీస రోజు కూలి వుండాలని సమావేశం తీర్మానించింది. అమెరికన్ కూలిరేటు సాధనకై కృషి చేయాలనీ, ఆ సందర్భంగా వివిధ అలుపాలాలలో 100 గ్రామాల్లో కేంద్రీకరించాలని నిర్ణయం తీసుకోబడింది.

బంజరు భూముల ఆక్రమణ పోరాట సందర్భంగా పెట్టబడిన కేసులన్నింటినీ వెంటనే ఎత్తివేయవలసిందిగా ప్రభుత్వానికి డిమాండ్ చేయబడింది.

బంగ్లాదేశ్ విముక్తి పోరాటంపట్ల సమావేశం తన సంఘీభావాన్ని ప్రకటిస్తూ, బంగ్లాదేశ్‌ను గుర్తించడంలో ప్రభుత్వం తాత్సారం చూపడం తగదని, వెంటనే బంగ్లాదేశ్‌ను గుర్తించాలని ఒక తీర్మానంలో కోరింది.

ఐ.ఎల్.టి.డి. కంపెనీ వర్కర్స్ యూనియన్

పరుచూరు బ్రాంచి జనరల్ బాడి

పరుచూరు, జూన్ 7

పరుచూరు ఐ. యల్. టి. డి కంపెనీ వర్కర్సు యూనియన్ జనరల్‌బాడీ సమావేశం ఇటీవల శ్రీ ముద్దు సంగీతరావు అధ్యక్షతన ఇటీవల జరిగింది. ఇటీవల కంపెనీ వారితో రాష్ట్ర యూనియన్ చేసుకున్న ఒప్పందంలోని వివరాలను గురించి యూనియన్ కార్యదర్శి శ్రీ తులసి వెంకటేశ్వర్లు వివరించినారు. అనంతరం యీ క్రింది తీర్మానాలు ఆమోదించారు.

మే 23 న హైదరాబాద్‌లో డిప్యూటీ లేబరు కమీషనరు సమక్షంలో మూడేళ్ళ నంగా పెరుగుతూ వొస్తున్నటు వంటి గ్రాట్యూటీ సౌకర్యం, అడ్వాన్సు బ్యూడా రద్దు మొదలగు అనేక అంశాల మీద రాష్ట్ర యూనియన్ మే నెడి మెంటుతో చేసుకున్న అగ్రిమెంటును తమ అమోదాన్ని తెలియ జేశారు

స్వతంత్ర బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని తక్షణమే గుర్తించాలని కూడా ప్రభుత్వాన్ని కోరారు. వారి పోరాటానికి విశాలాంధ్ర తలపెట్టిన సహాయానికి క్రింద రు. 30. పంపుటకు తీర్మానించారు.

ఈ నెల 10 న లేక పరుచూరు ఐ.ఎల్. టి. డి. కంపెనీలో జరిగ్గబోయే మెంబరులుగా జరుగనున్న వర్కర్సు కమిటీ, క్యాంటీను కమిటీ లకు యూనియన్ తరపున అభ్యర్థులను పోటీ చేయటకు నిర్ణయించారు.

అగ్ని బాధితులకు ప్రధానమంత్రి నిధి నుండి సహాయం

శ్రీ వై. ఈశ్వరరెడ్డి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 7

కృష్ణాజిల్లా గుడివాడలో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబాలకు యిప్పటికే అధికారయుతంగానీ, అనధికారంగా గానీ చేసిన సాయంగాక ప్రత్యేకంగా ప్రధానమంత్రి సహాయనిధినుండి కుటుంబానికి రు 100 మంజూరు చేయవలసిందిగా పార్లమెంటు సభ్యులు శ్రీ ఈశ్వరరెడ్డి ప్రధానమంత్రిని ఒక లేఖలో కోరారు. ఆ లేఖలో యిలా పేర్కొన్నారు.

150 ఇళ్ళు కాలిపోయి, 500 కుటుంబాలు నిలువ నీడలేకుండా పోయాయన్న పరిస్థితి చాలా పరిహారం కలిగించింది.

అధికారులు ఆలస్యంలేకుండా తక్షణ సహాయంగా తమవున్న పరిధిలో కుటుంబానికి రు. 50 లు చొప్పున యిచ్చి వుండవచ్చు. అగ్నిబాధితుల సహాయార్థం కొందరు డబ్బు సమాళ్ళు ప్రారంభించడం హర్షదాయకం. కానీ అధికారయుతంగానీ, అనధికారయుతంగానీ చేసిన ఈ వాటి సాయం వారు మళ్ళీ కాళ్ళపై నిలిచి జీవనం సాగించడానికి చాలదు.

కనుక ప్రత్యేకంగా ప్రధానమంత్రిసహాయ నిధినుండి కుటుంబానికి రు 100లు మంజూరు చేయాల్సిందిగా కోరుతున్నాను.

వర్క్సు కమిటీకి తులసి వెంకటేశ్వర్లు ఏకగ్రీవ ఎన్నిక

పరుచూరు, జూన్ 7

పరుచూరు ఐ యల్ టి. డి. కంపెనీలో ఈనెల 10 న జరుగనున్న వర్క్సు కమిటీ ఎన్నికలలో ఉద్యోగుల సంఘం తరపున శ్రీ తులసి వెంకటేశ్వర్లును అభ్యర్థిగా నిర్ణయించినారు. వేరే నామినేషను లేనందున శ్రీ తులసి వెంకటేశ్వర్లు ఎన్నికయినట్లు కంపెనీ లేబరు ఆఫీసరు శ్రీ యస్. వెంకటాద్రి ప్రకటించినారు."

చెన్నూరుగ్రామ పెత్తందార్ల దుశ్చర్యలు అరికట్టాలి

గూడూరు డివిజన్ కమ్యూనిస్టు సమితి డిమాండ్

గూడూరు, జూన్ 7

చెన్నూరు గ్రామపెత్తందార్ల దౌర్జన్య చర్యలను అదుపులోపెట్టి వ్యవసాయ కార్మికులకు రక్షణ కలిగించాలని నెల్లూరుజిల్లా గూడూరు డివిజన్ కమ్యూనిస్టు సమితి సమావేశం కోరింది.

ఈ సమావేశానికి శ్రీ యస్. యం. నాగయ్య అధ్యక్షత వహించారు.

పెంగళాపురం యువజన రాజకీయ పాఠశాలకు హాజరైన శ్రీ సి. హెచ్. రమణయ్య పాఠశాల నిర్వహణ కార్యకలాపాలపై రిపోర్టు ఇచ్చారు.

డివిజన్ సమితి కార్యదర్శి శ్రీ సి. సి. సుబ్బయ్య కార్యకలాపాల రిపోర్టు యిచ్చారు. 1971 వార్షిక సభ్యత్వ రుసుం వెంటనే చెల్లించాలని, గ్రామ శాఖల సమావేశాలు జూన్ మాసంలోపల పూర్తిచేయాలని డివిజన్ పార్టీ మహాసభ జూలై మాసంలో జరపాలని అయన తెలియజేశారు.

చిన్నూరు గ్రామంలో భూస్వాముల దౌర్జన్య చర్యలు రోజురోజుకు మితిమీరి పోతున్నాయని, భూస్వాములనువత్తాసుగావున్న పోలీసు అధికార్లపై వెంటనే తగు చర్య తీసుకోవాలని ఈ సమావేశం అమోదించి తీర్మానం కోరింది

ఏలూరు ప్రాంతంలో కంటి జబ్బు తీవ్రత

ఏలూరు, జూన్ 7

దిక్షణాదిన పలువిధ ప్రాంతాలలో తీవ్రంగా సోకిన కంటి వ్యాధి ఈ ప్రాంతంలో కూడా బాగా వ్యాపించింది. వారం వారం నేత్ర రోగుల సంఖ్య పెరుగుతూ వుంది. రోజుకు 150 మంది నేత్ర చికిత్స పొందుతూండగా ఆ సంఖ్య ఈ వారంలో 300 వరకూ ప్రభుత్వ ఆసుపత్రిలో పెరిగింది.

అనేక మంది చిన్నా వైద్యం చేయిస్తున్నారు. ఇల్లి రసంతో గాని. ఇసుక గాలిలో గాని కన్నుగుడ్డును రుదిని చికిత్స పొందుతున్నారు కన్ను పోయే ప్రమాదం వున్నదని నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ రాయ చౌధురి, బి.వి.ఎస్ మీనన్ వారంటున్నారు.

రాష్ట్ర జాతీయ నేత్ర తత్వాత ప్రణాళిక సంఘ సభ్యత్వ బాధ్యతలను స్వీకరించిన గలుగుతానని ప్రధానికి తెలియచేసినట్లు తెలుస్తుంది.

పరిస్థితులు ఇట్లుండగా సభ్యులలో ప్రణాళిక అవసరాలపుంది. డాక్టర్ పనిగా తర్వాత పదవీ స్వీకారం చేస్తాను. ప్రణాళికాసంబంధిత శాఖకు శేషాయించే వ్యవహారాలపై ప్రభుత్వం చిరరిపోర్టు చేసిన ప్రకటన దృష్ట్యా ప్రణాళికాసంఘపర్యటనలో ఇంకా గందరగోళం వుంది అంటూనే అప్రకటనకు సవరణ త్వరలోని ప్రకటించవలసుతుందని ప్రణాళికా సంఘాధ్యక్షుడు పదవీ స్వీకారం చేసిన వెంటనే జరిగిన తొలి పత్రికా గోష్ఠిలో చూచాయగా తెలిపారు. అయితే యింతవరకు అటువంటి ప్రకటన ఏదీ వెలువడలేదు

అంతేకాక, శ్రీసుబ్రహ్మణ్యాన్ని ప్రణాళిక సంఘ డిప్యూటీ చైర్మన్‌గా ప్రకటించవలసి. ప్రణాళిక మంత్రిగానూ, ప్రణాళిక సంఘ ఎక్స్ అఫిషియోగానూ. శ్రీ సుబ్రహ్మణ్యం డిప్యూటీ చైర్మన్ నిర్వహించవలసిన, బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు.

ప్రణాళికా సంఘ నూతన సభ్యుల పేర్లలో దాదు, శ్రీ సుబ్రహ్మణ్యాన్ని డిప్యూటీ చైర్మన్‌గా అధికార పూర్వకంగా ప్రకటిస్తారు

(బి. పి. ఐ)

బంగ్లాదేశ్ సహాయ నిధికి రు. 300

గుంటూరు-గోల్డెన్ టుబాకో కంపెనీ పనివారిచే

గుంటూరు, జూన్ 7

బంగ్లాదేశ్ సహాయనిధికి రు 300 ఇచ్చుటకు ప్రజెన్ గోల్డెన్ టుబాకో కంపెనీ వర్కర్సు అండ్ స్టాఫ్ యూనియన్ గుంటూరు బ్రాంచి మహాసభ తీర్మానించింది.

గతనెల 30వ తేదీ ఈమహాసభజరిగింది. మహాసభకు రాష్ట్ర సంపూర్ణాధ్యక్షులు శ్రీ కనపర్తి నాగయ్య అధ్యక్షతవహించారు. రాష్ట్ర యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పుల్లయ్య లింగం ప్రసంగిస్తూ యూనియన్ కార్యకలాపాలను సమీక్షించారు.

రాష్ట్రం మొత్తంమీద లక్షమంది పొగాకు కార్మికులలో 70 వేల మంది వివిధ సంఘాలలో సమీకృతమై వున్నందున వేజ్‌బోర్డు నిర్ణయాలను అమలు జరిపించుటలో గతిలేనంతగా మిగిలిన 30 వేల మంది కార్మికులను సంఘాలలో సమీకృతం చేయాలని ఆయన ఉద్ఘాటించారు.

అనంతరం మహా సభలో ప్రతినిధులు ప్రసంగించారు. 1970 జనవరి ఇచ్చులు నిర్వేదిక యూనియన్ కోశాధికారి శ్రీ రామాకృష్ణమూర్తి సభకు నివేదించారు.

యూనియన్ కార్యదర్శులు శ్రీ గోగినేని సూర్యనారాయణ, శ్రీ సి. హెచ్. వి. రామానుజాచారి కూడా ప్రసంగించారు.

ఖమ్మంజిల్లా అభివృద్ధికై చర్యలు

కలెక్టరుకు జిల్లా కమ్యూనిస్టు సమితి మెమోరాండం

(విశాలాంధ్ర విలేకరి)

ఖమ్మం, జూన్ 7

వ్యవసాయికంగా, పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్‌లో ఖమ్మంజిల్లా ఒకటని, గత రెండేళ్ళుగా పండలుపోయి వ్యవసాయం మీదనే ఆధారపడిన వారు అకలి బాధకు గురయ్యే పరిస్థితి ఏర్పడిందని ఖమ్మంజిల్లా కమ్యూనిస్టుసమితి కలెక్టరుకు సమర్పించిన మెమోరాండంలో పేర్కొన్నది.

ఆ మెమోరాండంలో యింకా యిలా వుంది:

ఈ జిల్లాలో పేలాది ఎకరాలు సాగర్ ఆయకట్టు క్రిందికి రాని దృష్ట్యా సాగర్ ఎడమకాల్వ లెవెల్ తగ్గించబడింది. ఈ విషయమై వెంటనే ఆలోచించి లెవెల్ తగ్గించకుండా తగిన చర్యలు తీసుకోవాలి

కనీసం రెండు సంవత్సరాలలో ఈ పని పూర్తిచేయాలి సాగర్ నీటిలో తెలంగాణా వాటా మొత్తం తెలంగాణా ప్రాంతంలోనే పూర్తిగా వాడాలి తెలంగాణా ప్రాంతానికి సమంగా నంకాలి.

పోతంపాడు ప్రాజెక్టు పనిని కనీసం 3 సంవత్సరాలలోగా పూర్తిచేసి, దాని కాల్వలను ఈ జిల్లాలోని సాగర్ ఎడమ కాల్వల వరకు విస్తరించాలనీ, జిల్లాలో బూర్గంపాడు జలాలకై అవకాశాల గురించి తక్షణం సర్వే జరిపి, గోదావరి నదులకొలను ప్రతిపాదించాలనీ, పాలేరు రిజర్వాయరు నీరు, దుమ్ముగూడెం, పాలవాగు లాంటి చిన్నతరహా నీటిపారుదల ప్రాజెక్టులు వెంటనే మరమ్మత్తు చేయించాలనీ, పుల్లారావు అయకట్టు కాల్వలు పూర్తి చేయాలనీ, మెమోరాండంలో జిల్లా కమ్యూనిస్టుసమితి కోరింది.

నామమాత్రంగానున్న పారేజ్ భూములను మిగిగొట్టి వాటిని నిరుపేద పంచిపెట్టాలనీ, భూ ఆక్రమణ పోరాటంలో పాల్గొన్నవారిపై కేసులు ఉపసంహరించాలని, ఏజన్సీ ప్రాంతాల్లోనివారికి గిరిజనేతరులకు పట్టాలివ్వాలని, గిరిజన దాదాలకు ఎండాడీలను, సుగాలీలను చేర్చాలని, నేరపరిధిలో వారికి ఇండ్ల స్థలాలివ్వాలని విజ్ఞప్తి చేసింది.

జిల్లాలో సమగ్రమైన పారిశ్రామిక సర్వే జరగాలని, ఖమ్మంలో ఒక ఇంజనీరింగ్ కళాశాలను, కొత్తగూడెంలో ఒక వైద్య కళాశాలను నెలకొల్పాలని, భద్రాచలంలో ఒక పీడీ ఫ్యాక్టరీని జోనుకల్లులో ఒక సిమెంటు ఫ్యాక్టరీని స్థాపించాలని సూచించింది. మరికొన్ని సూచనలు చేశారా సేయబడ్డాయి.

జిల్లాలోని వెనుకబడిన తనాన్ని నిర్మూలించి, జిల్లాలో వ్యవసాయ, పారిశ్రామికాభివృద్ధి సాధనకై పైన పేర్కొన్న చర్యలు చేపట్టాలని సంఘటితంగా పట్టుకమ్యూనిస్టు సమితి ప్రభుత్వాన్ని కోరింది. (మెమోరాండం సమర్పించేటప్పుడు యీ ప్రతినిధి వెంట వుండి ఆయన పని చేసిన కమిటీ సభ్యులుగా ఎన్నికైనారు.

పోరుమామిళ్లలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవశ్యకత

బద్వేలు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి డిమాండ్

(విశాలాంధ్ర విలేకరి)

పోరుమామిళ్ళ, జూన్ 7

కడప జిల్లా బద్వేలు తాలూకాకు సంపూర్ణంగా విద్యుత్ అందించాలంటే తాలూకా నడిబొడ్డున వున్న పోరుమామిళ్ళలో సబ్ స్టేషన్ నిర్మించాలని తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ జి అబ్దుల్ ఖాదర్ ఒక ప్రకటనలో కోరారు.

ఆ ప్రకటనలో యింకా యిలా వుంది:

ఇరుపుగాను తాలూకాలోని అన్ని పంపు యిలు తీర్మానాలుచేసి పంపాలి. కానన సర్యులు, సమితి అధ్యక్షులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి

ఈ విషయమై ప్రభుత్వానికి అనేకమారు విజ్ఞప్తి చేయడం జరిగింది. అయినా ప్రయోజనం కలుగలేదు

14 సంవత్సరాల క్రితం తాలూకా అంతటికీ ఒక్కటి బద్వేలుకు విద్యుత్ సరఫరా వుండేది. అదికూడా జనరేటర్ ద్వారానే జరిగేది. తర్వాతకిద్దపటంనుంచి లైనులు లేరు.

ప్రస్తుతం తాలూకాలో పోరుమామిళ్ళ, పెరూరు పేట, ఎర్రగాల, కప్పుపుండ్ల, దమ్మన్నపల్లి, నుంచేనులపల్లి, కలసపాడు గ్రామాలకు విద్యుత్ సరఫరా వుంది. సరసాపురం, రసాయి పేట, చింతలపల్లి, కంబాలదిన్నె గ్రామాలకు ఇక్కడ విద్యుత్‌కోసం అందోళన చేస్తున్నారు

1970-71 సంవత్సరానికి లింగదుంట్ల, జమ్మలమడుగుపల్లి సోమిరెడ్డిపల్లి, దిగువ వంత, దరంపుల, సాలిపెట్టపల్లి, ఇటుకుళ్ళవాడు, గోపవరం, మామిళ్ళపల్లి, సిద్ధమూర్తిపల్లి, గంగన్నపల్లి, మూలపల్లి, రోట్లపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరా చేయాలని కడప డిస్ట్రిక్ట్ ఇంజనీరు రాష్ట్ర విద్యుత్ బోర్డువారికి సిఫారసు చేసి వున్నారు

ప్రస్తుతం పోరుమామిళ్ళకు 24 మైళ్ళ దూరంగల మైదుకూరు నుండి 33 కె. వి. లైను ద్వారా విద్యుత్ సరఫరా జరుగుతున్నది. పోరుమామిళ్ళ నుండి మిగిలిన గ్రామాలకు సరఫరా జరుగుతున్నది. మైదుకూరునుండి పోరుమామిళ్ళకు లైను వేయనపుడు జరిగిన పని తొందరవలన స్థంభాలకు కాంక్రీటు వేయలేదు ప్రస్తుతం గాలి వీచినపుడల్లా స్థంభాలు వొరిగిపోవడం జరుగుతున్నది. దాంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం జరుగుతున్నది. తాలూకాలో యింతవరకు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేయబడలేదు.

ఎక్కువ సంఖ్యలో దావులు కలిగివుండి కూడా విద్యుత్ లేనందున రైతులు వ్యవసాయం అభివృద్ధి వర్చలేకున్నారు. అనేక గ్రామాలవారు వ్యవసాయానికి విద్యుత్ వినియోగించుకుంటామని అగ్రిమెంటు ఇచ్చారు. కాబట్టి ఇందుకు పోరుమామిళ్ళలో సబ్ స్టేషన్ నెలకొల్పి విద్యుత్ సరఫరా చేయాలి

ఉగవాదుల కుట్ర కేసు విచారణ

కొంపేడు పోలీసుబేల్ సాక్ష్యం

హైదరాబాద్, జూన్ 7

ఉగవాదుల కుట్రకేసు విచారణ జరుపుతున్న స్పెషల్ అడిషనల్ సెషన్స్ జడ్జి శ్రీ కె వెంకటరమణ కోర్టులో నేడు ఖమ్మం జిల్లా ఇల్లెందు తాలూకా కొంపేడు గ్రామ పోలీసుబేలు శ్రీ పూనంయతిరాజం వాసన్యాషన్ తరపున సాక్ష్యం చెప్పారు.

ప్రభుత్వ న్యాయవాది శ్రీ భీమేశ్వరరెడ్డి నిర్వహించిన ప్రధాన పరీక్షలో ప్రాసిక్యూషన్ సాక్షి 1969 ఆగస్టు 7 న తాను తన ఇంటిలో నిద్రిస్తున్నానని రాత్రి 10, 11 గంటలప్పుడు పది మంది వ్యక్తులు వచ్చారని, అందులో ఇద్దరు ఇంటిలోపలికి ప్రవేశించబోగా, కిటికీలో నుండి ఇదంతా గమనిస్తున్న తాను భయపడి దొడ్డిదారిన పారిపోయానని చెప్పాడు.

తర్వాత ఆ నెలలోనే వారు తనకోసం రెండు ఎన్కౌంటర్లు తన యింటి దగ్గరకు రావటం జరిగిందని, అందుకే తాను భయంతో ఆ యిల్లు మార్చి వున్నందున వారికి దొరకలేదని సాక్షి తెలియజేశాడు.

'నక్సలైట్' తన యింటికివచ్చిన ప్రతి సారి తాను పోలీసులకు విన్నాదు చేశానని, అయినా పోలీసులు ఏవర్య తీసుకోలేదని, అందువలన తాను డి. ఐ జి కి, కలెక్టరుకు, తహశీల్దారుకు రిపోర్టు పంపానని, అకారణంగా సబ్‌యిన్‌స్పెక్టరును, ఇల్లెందు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను, నస్పెండ్ చేశారని సాక్షి తెలియజేశాడు.

ముద్దాయిల ప్రధానన్యాయవాది శ్రీ ఎస్.వి. ఎల్. నరసింహంగారు జరిపిన క్రాస్ పరీక్షలో ప్రాసిక్యూషన్‌సాక్షి సమాధానమిస్తూ పోలీసులకు తాను రిపోర్టు యిచ్చినప్పటికి గిర్నెస్ అసలు పేర్లు శ్రీ తిరుపతి వెంకటేశ్వర్లని తనకు తెలియదని చెప్పారు.

న్యాయంగా వాదించుకొంటున్న ముద్దాయి శ్రీ దేవులపల్లి వెంకటేశ్వరరావు క్రాస్ పరీక్షకు సాక్షి సమాధానమిస్తూ, జెన్నారెడ్డి కుటుంబానికి ఒక లక్ష 50 వేల ఎకరాల పొలమున్న సంగతి తనకు తెలుసునని చెప్పారు.

అజిత్‌సింగ్ నగర్ వాసుల సమావేశం

విజయవాడ, జూన్ 7

విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ పి. అండ్ టి. కాలనీలోని ఉద్యోగుల సమావేశం ఈ నెల 1 న శ్రీ ఎ. జె. కోమణి అధ్యక్షతన జరిగింది.

అజిత్‌సింగ్ నగర్‌లో నీటి సౌకర్యం కొరకు ఎత్తిక్ పంపులు ఏర్పాటు చేయాలనీ, రోడ్లు వేయించాలనీ, క్రొత్త కాలనీలో పోస్టాఫీసు తెరవాలని, అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలనీ, పాల సరఫరా కేంద్రం ఏర్పాటు చేయాలనీ, కోరుతూ ఈ కోర్కెలు ఆయా అధికార్ల దృష్టికి తీసుకువెళ్ళి పనులు పూర్తి చేయుటకై ఒక కమిటీని ఎన్నుకున్నారు

కమిటీ అధ్యక్షులుగా శ్రీ ఏ సు దా సు, కార్యదర్శిగా శ్రీ ఎ. జె. కోమణి, కోశాధికారిగా శ్రీ కె వెంకటేశ్వర్లు మరో 5 గురు సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

పట్టాలు తప్పిన రైల్వేఇంజను

మచిలీపట్నం, జూన్ 6

మచిలీపట్నం. తిరుపతిల్వే ఎక్స్‌ప్రెస్ ఇంజన్ యీరోజు ఉదయం పట్టాలుతప్పి ఇసుక దిబ్బలోకి దొర్లుకువెళ్ళింది.

మచిలీపట్నం 60 మైళ్ళ దూరంలో కల్పట్టి మధ్యం స్టేషన్ వద్ద యీ సంఘటన జరిగింది

ఇంజన్ మినహా మిగతా పెట్టె లేవీ పట్టాలు తప్పలేదు. ప్రయాణీకులకు ఎవ్వరికీ దెబ్బలు తగలలేదు.

విజయవాడ 21 వ వార్డు యువజన సంఘ సమావేశం

విజయవాడ, జూన్ 7

విజయవాడ 21 వ వార్డు రామానగరం యువజనసంఘ సమావేశం గత నెల 30 వ తేదీన జరిగింది శ్రీ హరి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

ఈ సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నికైనది.

శ్రీ పాట్రు వెంకటేశ్వరరావు అధ్యక్షులుగా, శ్రీ హరి వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులుగా, శ్రీ దేవరాజు సాంబాబాబు కార్యదర్శిగా శ్రీ అవధ్లి సాంబయ్య, సహాయ కార్యదర్శిగా శ్రీ కడియపుర్కుల గణపతి రోహిణి కారిగా మరి ఆరు మంది కమిటీ సభ్యులుగా ఎన్నికైనారు.

సభలు - సమావేశాలు

నెల్లూరుజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం నెల్లూరులో ఈనెల 13 వ తేదీ ఉదయం 10 గంటల నుండి జరుగుతుంది.

తెఖుటు

నిడదవోలు బ్రాంచి స్టేట్ బ్యాంకు సిబ్బంది దురుసుతనం

మహాశయా!

నిడదవోలులో చిల్లరనాణేల కొరత తీవ్రముగా వుంది. ఇటీవల స్థానిక స్టేట్‌బ్యాంకువారు చిల్లర నాణేలు పంపాలి. బ్యాంకు బ్ర

గుంటూరు జిల్లాలో సాంఘికాభ్యుదయం

హరిజన, గిరిజనులకు సౌకర్యాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, జూన్ 7: గుంటూరుజిల్లాలో గత ఏడాది జరిపిన వర్షాలవారికి కోటి రూపాయల వ్యయంతో 7622 ఇండ్లు నిర్మింపబడినట్లు కలెక్టర్ శ్రీ ఎం. వెంకటరత్నం చెప్పారు. జిల్లా పరిషత్తు, ప్రభుత్వం ఈ ఏడాది రు. 40 లక్షల ఖర్చుతో హరిజన, గిరిజనులకు మరో మూడు వేల గృహాలు నిర్మింపబడనున్నవని విలేకరులతో మాట్లాడుతూ ఆయన పేర్కొన్నారు.

చేనేత, కుమ్మరి, వడ్రంగి, చర్మకారులు, తాకరివారు, మంగలి మొదలైన జరిపిన వర్గాలకు చెందిన 51 వేల కుటుంబాలకు రు. 38 లక్షల ఖర్చుతో వృత్తి పరికరాలు సమకూర్చబడినవని కలెక్టర్ చెప్పారు. 5867 మత్స్య పారిశ్రామిక కుటుంబాలకు నావలు సమకూర్చి చేశారు. గొల్లవారికి, పశువులు కావలులకు 7.27 లక్షల రూపాయల ఖర్చుతో గొర్రెలు పశువులు కొనిచ్చారు.

నిమ్నకులాలు, గిరిజనులకు రు. 97 లక్షల వ్యయంతో 400 గ్రామాల్లో విశేష స్థలాలు ఇచ్చారు. నిమ్న కులాలకు 112, గిరిజనులకు 44 ప్రాథమిక పాఠశాలల నిర్వహణకు రు. 6.20 లక్షలు ఖర్చు అవుతున్నది.

నిమ్న కులాలకు 72 గిరిజనులకు 73 వసతి గృహములు నిర్వహింపబడుతున్నవి. ఇందుకు రు. 22.3 లక్షలు వ్యయం అవుతోంది.

హరిజన, గిరిజన కుటుంబాలకు 13482 ఎకరముల భూమి పంపిణీ చేశారు. విద్యుత్ సౌకర్యం నిలా 400 గ్రామాల్లోను హరిజన వాడలకు విద్యుత్ సరఫరా విస్తరింప చేశారు.

246 గ్రామాల్లోని హరిజనవాడల్లో రహదారి, పారిశుద్ధ్య సౌకర్యాలు కలుగచేయడానికి రు. 12.3 లక్షలు ఖర్చు చేశారు. హరిజన వాడల్లో సమాజ కేంద్రాలు, రేడియో ఏర్పాటుకు రు. 7.38 లక్షలు ఖర్చుపెట్టారు.

588 గ్రామాల్లో హరిజన, గిరిజనులకు 35.28 లక్షలు ఖర్చుతో మంచి నీటి సౌకర్యం కలుగజేశారు.

3688 మంది వికలాంగులు, ముసలి వారికి వృద్ధాప్యపు పెన్షన్‌లు మంజూరు చేశారు. ఇందుకు సుమారు రు. 7.27 లక్షలు ఖర్చు అవుతుంది.

గాంధీ శతజయంతి సందర్భంగా సమితికి ఒక్కొక్క ప్రమాణ శిశుపంక్షేమ కేంద్రం నిర్మించబడింది.

—:o:—

జమీగొల్వేపల్లిలో ఎస్.ఎస్.పి. అధ్యయన శిబిరం

జమీగొల్వేపల్లి, జూన్ 7: కృష్ణాజిల్లా జమీగొల్వేపల్లి గ్రామంలో, ఆంధ్రప్రదేశ్ సంయుక్త సోషలిస్టుపార్టీవారి ఏడు రోజుల పాటు జరిగే అధ్యయన శిబిరానికి, సంయుక్త సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ జార్జ్ ఫెర్నాండెస్ మొన్న ప్రారంభోత్సవం చేశారు.

ప్రారంభోత్సవ సభకు సహాయ కార్యదర్శి శ్రీ ఎస్. వెంకటరావు అధ్యక్షత వహించారు. సభ్యులకు శ్రీ టి. దొరై స్వాగతం చెప్పారు. రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా నాయకులు సహా 30 మంది ఈ అధ్యయన శిబిరానికి హాజరయినారు.

పార్టీ యంత్రాంగాన్ని పటిష్టం చేయాలని, యువకులను తర్ఫీదు చేసి చేర్చుకోవాలని, పార్టీ విధానాలు, ఆశయాలనూ సమావేశాలు జరిపి, వాటిని ప్రజలలోకి ప్రచారం చేయాలని శ్రీ ఫెర్నాండెస్ సభ్యులకు పిలుపు ఇచ్చారు.

దేశం ఇప్పుడు పెద్ద సంక్షోభంలో నడుస్తోందని, ఇది మంచి అవకాశంగా పార్టీ తీసుకుని, ప్రజలను పార్టీ వైపుకు త్రిప్పుకోవాలని, కృతనిశ్చయంగా, నిర్భీతితో సోషలిజం సాధనకు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని శ్రీ ఫెర్నాండెస్ ఉద్బోధించారు.

—:o:—

సంఘ శ్రేయస్సుకై జైన్ సంఘం కృషి

మోహన్‌లాల్ పాండ్య ఉద్బోధ

విజయవాడ, జూన్ 7: సమాజ శ్రేయస్సు కోసం జైన్ సంఘంవారు అనేక కార్యక్రమాలు నిర్వహించవలసినదిగా శ్రీ మోహన్‌లాల్ పాండ్య (మద్రాసు) ఇక్కడ ఉద్బోధించారు.

శ్రీ జైన మిషన్ సొసైటీ, విజయవాడ ఆధ్వర్యాన నెలకొల్పబడిన ప్రాథమిక పాఠశాలను శ్రీ పాండ్య ప్రారంభిస్తూ, అవసరమైనవారి ఉపయోగార్థం ఒక గ్రంథాలయాన్ని నెలకొల్పవలసినదిగా పాఠశాల నిర్వాహకులకు విజ్ఞప్తి చేశారు.

సంఘ అధ్యక్షులు శ్రీ ఎస్. చర్మల్ జైన్ ఈ ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించారు. శ్రీ పండితలాల్ హింగర్ ముఖ్య అతిథిని పరిచయం చేశారు. శ్రీజయంతిలాల్ పంజేశాలను చదివి వినిపించారు. శ్రీ అచ్చన్న లాల్ జైన్ వందనసమర్పణ చేశారు.

శ్రీయుతులు మోహన్‌లాల్‌పాబూ, కుందూలాల్‌భాయ్, భన్సీలాల్‌లోఢా, మేజబాయ్, డి. వరసింహారెడ్డి, జె. కె. తంకమూడి ఈ సభలో ప్రసంగించారు.

కొత్త రాష్ట్రాలను జాతీయం చేయాలి

బి. రాజగోపాలరావు విజ్ఞప్తి

విశాఖపట్నం, జూన్ 7: శ్రీకాకుళం జిల్లాలో రెండు లక్షల ఎకరాలలోను, విశాఖపట్నం జిల్లాలో 20 వేల ఎకరాలలోను సాగువారు పైరు వేస్తున్నారు. అంటే పరసాయం ఆర్థికంగా గిట్టుబాటు కావడంలేదని రైతులు పేర్కొంటున్నారని పార్లమెంటు సభ్యుడు శ్రీ బి. రాజగోపాలరావు పేర్కొన్నారు. రైతులకు సంబంధించినంతవరకు సరసమైన ధర గిట్టుబాటు అయే విధంగా చూడాలన్నారు. జనసరళ పరిశ్రమను జాతీయం చేయడం ద్వారానే ఇది సాధ్యం కాగలదన్నారు. విదేశీమారకం అర్జనలోగల అవకాశాలను కూడా దాని ద్వారా అరికట్టవచ్చునన్నారు.

ఈ రెండు జిల్లాల్లోను రు. 16 లక్షలతో జనముల పైరుమీద అభివృద్ధి పరిశుదనం జరుగుతుందని మే 17 వ తేదీన ఒక ప్రకటన చేయడం జరిగింది.

అయితే ఈ పథకంవల్ల ప్రయోజనకరమైన ఫలితాలు సమకూరవని శ్రీ రాజగోపాలరావు చెప్పారు. అందులో చాలభాగం ఖర్చుల కింద పోతుందన్నారు. సహాయం సరసరి రైతులకు అందజేస్తే ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఇంతవరకు ఈ పథకం కింద చేసిన ఖర్చు పరిశీలిస్తే పై విషయం తెలియగలదన్నారు.

నారను ఎక్కువగా పండించడానికి కేంద్ర ప్రభుత్వం సరయిన చర్యలు తీసుకోగలదని తాను భావిస్తున్నామన్నారు.

నక్సలైటు ఉద్యమం వేరుతన్నుకున్న ప్రాంతాలను పరిశీలిస్తూ అది ఎక్కువగా జనము సాగుగా పండించే ప్రాంతాలు. వారికి తక్కువ ధర గిట్టుబాటు కావడంవల్ల నారపండించేవారు అసంతృప్తి చెందారు. దానికి ఉగ్రవాదులు రైతులు విప్లవం అని పేర్కొంటున్నారు. అందువల్ల ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని నారమిల్లులను జాతీయం చేయడం ఒక్కటే మార్గం.

—:o:—

రాజమండ్రి జట్ల కార్మికుల గృహ భవనం

రాజమండ్రి, జూన్ 7: 30 సంవత్సరాలు పైగా ఏర్పడి రాజమండ్రిలో వ్యాపార సంకులకొమగోలు అమ్మకములు సహకారాలతో కష్టించి పనిచేసే ఏడుగురు సభ్యులతో ప్రారంభమై, ఈనాడు 1250 మంది సభ్యులున్న రాజమండ్రి జట్ల కార్మిక సంఘమువారు తమ స్వీయ సేకరణ ధనంతోనూ, ఉదారంగా పట్టణ వర్తకులు లిచ్చిన విరాళములతోనూ, ఇతర గ్రామాలవారి సహకారంతోనూ, వ్యాపార కూడలి కేంద్రమైన పెరుక వీధిలో నిర్మించుకున్న భవనమునకు ఈ యూనియన్ అధ్యక్షులు శ్రీ మజ్జి అప్పలస్వామి అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ సభలో తూర్పు గోదావరి జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ముళ్లపూడి సూర్యనారాయణ ప్రారంభోత్సవం జరిపారు.

కార్మిక సంఘ మాజీ అధ్యక్షుడు శ్రీ పున్నాన అర్జున స్వాగతం చెప్పారు.

తొలుత 30 సంవత్సరాల క్రిందట ఈ సంఘం స్థాపించిన శ్రీ వోంతల తాతారావు (పట్టణ వాణిజ్య మండలి డైరెక్టరు ఈ భవన నిర్మాణానికి రు. 400 విరాళ మిచ్చిన కారు) సు ప్రత్యేకంగా గౌరవించి ఆయన చిత్రపటమును భవనంలో ఏర్పాటు చేశారు.

కార్మిక నాయకులు శ్రీ ఎ. వి. రమణయ్య శ్రీ వరదా బ్రహ్మయ్యలు శ్రీ పడాల రామారావుగార్లు పట్టణ వాణిజ్య మండలి కార్యదర్శి శ్రీ చక్కా వీరభద్రరావు ప్రభృతులు పలువురు ఈ శుభ సమయంలో హాజరై ప్రసంగించి జట్ల కార్మిక సంఘం పట్టణ ప్రజలకు చేస్తూ వున్న బహుముఖ సేవను ప్రశంసించారు. (స్వ.వి.)

—:o:—

ఆధ్యాత్మిక రాష్ట్రపతి బడ్జెట్

ప్రతిదనల ప్రభావం

తాడేపల్లిగూడెం, జూన్ 7: కేంద్ర బడ్జెట్ తిపాదనలకు ఇక్కడి మధ్య తరగతివారు నిర్విరక్తులయారు. కుటుంబంలో ఒక్కరే సంపాదనపరులుగా ఉన్న వారిపై ఈ బడ్జెట్ ప్రతిపాదన ప్రభావం ఎక్కువగా ఉంటుందనుకుంటున్నారు. అత్యవసర వస్తువుల ధరలు పెరగడంవల్ల యిబ్బంది ఎక్కువగా ఉంటుందని చెప్పబడుతున్నది. (స్వ.వి.)

—:o:—

శ్రీ ఆర్. రామసుందరావు

గుంటూరు, జూన్ 7 శ్రీ ఆర్. రామసుందరావుగారు బి. ఎల్. టి. డి. కంపెనీ డైరెక్టర్‌గా ఇటీవల నియమింపబడినారు వారు లోగడ కంపెనీ చీఫ్ పర్సనల్ మేనేజర్‌గా వున్నారు. 1948 లో అయన ఈ సంస్థలో చేరారు. ఈ సంస్థలో వున్న వారి అనుభవం సంస్థ ఇండియా టుబాకో కంపెనీలో శ్రీ రావు పలు పదవులు నిర్వహించారు.

విశాఖపట్నంలో మే 30 న జరిగిన అఖిలభారత ఎన్.సి.సి. నావికా విభాగంవారి అంతర్రాష్ట్రీయ పడవల పోటీలో గెలిచిన దిన మహోత్సవదళం కెప్టెన్‌కు మేజర్ జనరల్ ఎం. జి. హజారీ (ఎన్.సి.సి. డైరెక్టర్ జనరల్) బహుమతిప్రదానం చేస్తున్న దృశ్యం.

రాష్ట్రానికి ఎక్కువగా (టి) ముతిసరకు కేటాయింపు

లఘుపరిశ్రమల సలహా సంఘం విజ్ఞప్తి

తిరువతి, జూన్ 7: ఆంధ్రప్రదేశ్‌కు క్రొవ్వు, స్టెయిన్‌లెస్ స్టీల్, తుక్కునాగం వంటి ముడిపదార్థాల కేటాయింపు మిగతా రాష్ట్రాలకు జరుగుతున్న కేటాయింపుతో పోల్చి చూస్తే చాలా తక్కువగా ఉన్నది.

ఇప్పుడు ఉన్న పారిశ్రామిక విభాగాల సంఖ్యను బట్టి, వినియోగాన్ని బట్టి ప్రస్తుత కేటాయింపు జరుగుతోంది. అభివృద్ధి చెందిన రాష్ట్రాలలో ముందుగా ప్రారంభించిన పరిశ్రమలకు ఈ విధానం లాభదాయకంగా ఉన్నది అని ఆంధ్రప్రదేశ్ లఘుపరిశ్రమల సలహా సంఘం ఒక తీర్మానంలో పేర్కొన్నది.

ఈ సంఘం సమావేశం పరిశ్రమల శాఖామంత్రి అధ్యక్షతన ఇక్కడ జరిగింది. వెనుకబడిన ప్రాంతాలు ప్రత్యేకాభివృద్ధిచెందే సంబంధించిన కొత్త విధానం దృష్ట్యా మెకానైజిడ్ ప్రాంతాలు ఇబ్బందులను అధిగమించడానికి నీలుగా ప్రత్యేక ప్రతిపాదికపై ముడిపదార్థాల కేటాయింపు జరగాలని ఈ సంఘం కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ప్రస్తుతం స్టేట్‌బ్యాంకి మద్రాసు సర్కిల్‌లో వున్న నెల్లూరు, చిత్తూరు జిల్లాలను ఈ జిల్లాలలోని పారిశ్రామికవేత్తల సౌకర్యార్థం హైదరాబాద్ సర్కిల్‌లో చేర్చాలని కోరుతూ సమావేశం మరొక తీర్మానం చేసింది.

ఆ విధంగానే హైదరాబాద్‌లోని ఎగుమతుల దిగుమతుల డ్యూటీ చీఫ్ కంట్రోలర్ కార్యాలయానికి ఇనుము, ఉక్కు వస్తువుల వ్యవహారాలను చూసే అధికారం ఇవ్వాలని, ఇందుకుగాను ఆ కార్యాలయాన్ని పటిష్టం చేయాలని, లేదా ఉక్కు, ఇనుము కంట్రోలర్ కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని కూడా సమావేశం విజ్ఞప్తి చేసింది (స్వ. వి)

—:o:—

కొత్త కాంగ్రెసుకు సరియైన ప్రతిపక్షంగా సోషలిస్టుపార్టీ

విజయవాడ పత్రికా గోష్ఠిలో శ్రీ వెంకటాచెల్లెడి

విజయవాడ, జూన్ 7: సంయుక్త సోషలిస్టు పార్టీ, ప్రజాసోషలిస్టు పార్టీ విలీన సమస్య దాదాపు నిశ్చయమైనట్లేనని, ఇండియన్ సోషలిస్టు పార్టీతో కూడా అదే మాదిరిగా విలీనంకు సంబంధించి సంప్రదింపులు జరుపుతున్నట్లు, నేడిక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో అఖిలభారతసంయుక్త సోషలిస్టు పార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్. వెంకట్రావు చెప్పడంజరిగింది.

కొత్త కాంగ్రెసుకు సరియైన ప్రతిపక్షాన్ని రూపొందించడమే ఎస్. ఎస్. పి. ప్రస్తుత లక్ష్యమని, దానికై సోషలిస్టు భావాలు కలవారెంతైనా తమతో కలియుటకు వచ్చినచో సుస్వాగతమని ఆయన పేర్కొన్నారు. దక్షిణాదిన ప్రజల మద్దతు తమ పార్టీకి చెల్లలేక పోయిందని ఒప్పుకుంటూ దక్షిణాది రాష్ట్రాలలో ఇకనుంచి పార్టీని పటిష్టం చేయుటకు కృషి జరుగగలదని ఆయన పేర్కొన్నారు.

పత్రికా విలేకరులడిగిన వివిధ ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ తమ యొక్క విధానాలు, కార్యక్రమాలు నచ్చినవారెవరైనా తమ పార్టీలో చేరవచ్చునని, ఎన్నికలలో స్వతంత్రంగానే పోటీ చేస్తామని ఏ పార్టీతోను పొత్తు అనే ప్రశ్నే లేదని ఆయన వివరించారు.

—:o:—

కుటుంబ నియంత్రణపై మహిళల గోష్ఠి

కర్నూలులో నిర్వహణ

కర్నూలు, జూన్ 7: కుటుంబ నియంత్రణ—మహిళల పాత్ర అన్న అంశంపై యిక్కడి మహిళా మండలి ఆవరణలో ప్రభుత్వ క్షేత్ర సమాచారశాఖ వారు గోష్ఠి నిర్వహించారు.

హిందూ, ముస్లిం, క్రైస్తవ మత విశ్వాసాలు కుటుంబ నియంత్రణ కార్యక్రమానికి కొంత ఆటంకంగా ఉన్నాయని చర్చలలో పాల్గొన్నవారు సూచించారు. ఇలాంటి మూడ విశ్వాసాలను నిర్మూలించడానికి మహిళలు కృషి చేయాలన్నారు. కుటుంబ నియంత్రణను వాసెక్టమీ, ట్యూబెక్టమీలు మంచివని వారు పేర్కొన్నారు. గర్భస్రావం చట్టబద్ధం చేయాలని కోరారు. కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను మహిళా సంఘాలు చేపట్టాలని కోరారు. మహిళలలో గల అజ్ఞానాన్ని తొలగించాలని, క్లినిక్స్‌ను నిర్వహించాలని పేర్కొన్నారు.

ప్రమదావని అధ్యక్షురాలు శాంతా కృష్ణ సూరిశెట్టి, మహిళ మండలి అధ్యక్షురాలు రేవతి శరగోపన్, తంగుగనయార్, నిమలాపురోహిత్, శకుంతలమ్మ, శారదానాయక్, విజయ సీతారామ్, శాంతా సుబ్రహ్మణ్యం, శీలలు ప్రసంగించారు.

మహిళా సంకేమ ప్రాంతీయ అసిస్టెంటు డైరెక్టరు జాని మవురాలీ ఆహూతులకు స్వాగతం చెప్పారు. ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీ బి. నారాయణరావు వందన సమర్పణ చేశారు. (స్వ. వి)

—:o:—

విజయవాడ ఆటోనగర్‌లో 'మోటారు' చిత్రాల ప్రదర్శన

విజయవాడ, జూన్ 7: విజయవాడ ఆటోమొబైల్ టెక్నీషియన్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో, మిత్రా ఏజన్సీస్, విజయవాడ, రెప్కో లిమిటెడ్, మద్రాసువారు సంయుక్తంగా బస్‌పార్ ఆటోనగర్‌లోని శ్రీ దుర్గా జీనత్ హౌస్‌లో మోటారు పరిశ్రమకు చెందిన చలనచిత్ర ప్రదర్శనాన్ని రేపు తేదీ సాయంత్రం ఏర్పాటు చేశారు.

క్లచ్ అనే భాగం యొక్క పూర్వాపరాల గూర్చి రెప్కో బ్రోషర్, కారు ఇంజను విశిష్టతను తెలియచేసే చిత్రాలను ప్రదర్శించారు.

ఆటోనగర్‌లో కల పందలాది మోటారు కార్మికులు ఈ చిత్రాలను తిలకించారు. రెప్కో సేల్సు ఇంజనీర్ శ్రీ ఎం. మనోహర్ ఆధ్వర్యంలో చిత్రాలు ప్రదర్శించబడ్డాయి.

—:o:—

రాజమండ్రిలో సినిమా పనివారి సాధక బాధలు

రాజమండ్రి, జూన్ 7: పనివారికి మ్యూటిసి బ్యాటా రాకుండా చేయడానికి కొందరు సినిమాహాలు నిర్వాహకులు సిబ్బందిని ఇష్టవచ్చిన రీతిని నిర్వాహకులు చేస్తున్నారని స్థానిక సినిమా పనివారు సమావేశాన్ని ఆమోదించి వ్యక్తపరిచారు. శ్రీ జి. ఎస్. బాలాజీదాసు సమావేశానికి అధ్యక్షత వహించారు. కార్మిక తాళవారు పెంటనే తోక్కం కలుగజేసుకోవాలని కోరారు.

శ్రీయుతులు జి. కృష్ణ, పి. అప్పారావు, లవరాజు, బ్రహ్మం ప్రభృతులు ప్రసంగించారు.

సరిదిద్దిన కనీస వేతనాలను అమలు పరచని శ్రీ కృష్ణా, విజయ, నాగదేవి, మిత్రా, వీరభద్రాటాకీసు నిర్వాహకులకు పమ్మె నోటీసు ఇవ్వవలసినదిగా శ్రీ జాలాజీదాస్‌కు అధికారం యిస్తూ తీర్మానించారు. (స్వ. వి.)

—:o:—

కురుమద్దాలి, జూన్ 7: కృష్ణా జిల్లా కురుమద్దాలిలో శ్రీ రామానాథాత అగ్రహారంలో తూనే తొమ్మిదవ తేదీ నుండి 13వ తేదీ వరకు శ్రీ సిద్ధేశ్వర దివ్య ప్రతిష్ఠామహోత్సవాలు జరుగుతాయి.

ఆకాశవాణి

బుధవారం, జూన్ 9

హైదరాబాద్-ఎ

405.4 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.40 సూక్తిముక్తావళి 7.15 చిత్రసీమ 7.30 కుమార్‌పిస్సే 8.30 మందా వగజ

మ. 12.05 చిత్రసీమ 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళాసమాజము 1.40 చిత్రసీమ

సా. 5.30 విజయవాడవలె 6.50 గ్రామ సీమలు 7.15 ప్రసంగం 7.30 చిత్రసీమ 7.45 పల్లగులాలి— నాటిక 8.15 జానపద గేయాలు 8.30 మంచి పాట 9.15 చిత్రసీమ 10.00 కుమార్ పిస్సే 10.30 జనగణమన.

కడప 333.3 మీ

విశాఖపట్నం 322.6 మీ

సా. 5.30 నుండి రా. 10.35 వరకు

హైదరాబాద్ బి

217.4 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి సంగీతం 6.45 రంజాన్‌ఖాన్: సారంగి 7.15 యువవాణి

మ. 2.00 ఫిల్మ్‌గానే 2.20 సుగం సంగీత్ 2.30 శాస్త్రీయ సంగీత్ 2.50 సుగం సంగీత్

సా. 5.30 యువవాణి 9.00 ఫిల్మ్‌గానే 10.30 జనగణమన.

విజయవాడ

357.1 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.40 సూక్తిముక్తావళి 7.15 వేణువు 8.30 హైదరాబాద్‌వలె

మ. 11.45 చిత్రతరంగిణి 12.00 ఆలిఆస్కర్‌ఖాన్: సరోద్ 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా సమాజం 1.40 పనిడిపంటలు 2.01 వేణువు

విశాఖపట్నం 322.6 మీ

ఉ. 6.00 నుండి 9.00 వరకు

మ. 12.00 నుండి 2.00 వరకు

సా. 5.30 జి. రామానుజ సూరి 5.5[illegible] స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయవార్తలు 6.15 లలితసంగీతం 6.45 వెలుగుబాట 7.15 పంటపీమలు 7.45 పల్లగులాలి— నాటిక 8.15 యువభారతి 9.15 ప్రసంగం 9.45 లలితసంగీతం 10.00 టి. రామానుజ సూరి 10.35 జనగణమన.

మద్రాసు-ఎ

416.7 మీ

ఉ. 6.00 వందేమాతరం 7.00 సంగీత వృత్తం 7.30 వి. ఎస్. కృష్ణమూర్తిరావు 8.45 చిత్రగానం 9.15 జానపదగేయాలు

మ. 12.00 పయొలిన్ 1.30 చిత్రగానం 1.40 వాద్యగోష్ఠి 2.10 కె. ఆర్. గణపతి: వేణువు 2.30 పయొలిన్

సా. 5.00 పి. కె. రాజ్యలక్ష్మి 6.05 కార్యక్రమ వివరణ 6.30 వాద్యసంగీతం 6.45 చిత్రగానం 9.45 సంగీతమంజరి 10.00 విరుంబి కేట్టపై 11.00 జనగణమన.

—:o:—

శ్రీ కాట్రగడ్డ శ్రీనివాసరావు విదేశ పర్యటనానుభవాల విజయవాడ సభలో వివరణ

విజయవాడ, జూన్ 7: పార్లమెంటు సభ్యులు శ్రీ కాట్రగడ్డ శ్రీనివాసరావు బుడాపెస్ట్‌లో జరిగిన అంతర్జాతీయ శాంతి మహాసభకు భారతీయ ప్రతినిధివర్గంలో సభ్యుడుగా హాజరయి, ఆ తరువాత తూర్పు జర్మనీ ఆహ్వానంపై బెర్లిన్, సోవియట్ రష్యాలను సందర్శించి తిరిగి వచ్చిన సందర్భంలో స్థానిక హనుమంతరాయ గ్రంథాలయంలో నేడు సమావేశ సభ జరిగింది.

శ్రీ శ్రీనివాసరావు బుడాపెస్ట్ శాంతి సభలో భారత్—బంగ్లాదేశ్ సమస్యను ప్రస్తావించిన వైనం వివరించారు. తూర్పు జర్మనీ, సోవియట్ రష్యాల పర్యటనానుభవాలు వివరిస్తూ అక్కడి ప్రజలపై ద్వితీయ ప్రపంచ సంగ్రామం చూపించిన ప్రభావం నేటికీ యుద్ధమంటే భయపడుతూంటారని, 20 సం.ల పిల్లలకాలంలోనే ఆశ్చర్యకరమైన తీరులో తూర్పుజర్మనీ పునర్నిర్మాణం గావించబడిందని వివరించి, శాంతి కృషివారు కృషి చేయాలన్నారు. ఈ సమయ తూర్పుజర్మనీ మైత్రీ సంఘ అధ్యక్షులు శ్రీ కె. వి. ఎస్. ప్రసాదరావు అధ్యక్షత వహించారు. శాంతి సంఘ అధ్యక్షులు శ్రీ పొన్నపరిపాలయ్య, స్వాగతం చెప్పారు. పలువురు వాదులు శ్రీ శ్రీనివాసరావుకు పూలమాలలు వేశారు.

—:o:—

చౌటపల్లిలో కవి గోష్ఠి

గుడివాడ, జూన్ 7: కృష్ణా జిల్లా చౌటపల్లిలో కవిగోష్ఠి జరిగింది. సభకు శ్రీ లింగం వీరభద్రయ్య చౌదరి అధ్యక్షత వహించారు. శ్రీ పదుళ్ళపల్లి రామకృష్ణ మూర్తి సభను ప్రారంభించారు.

శ్రీయుతులు కొకాని నరసింహారావు, మల్లంపల్లి రామలింగేశ్వరశర్మ, తుమ్మలపల్లి శివరావు, చలపాని లక్ష్మీ నారాయణమూర్తి, కోదూరి శ్రీరాములు, సుంకర శివరామయ్య, ధోపలోటి వీరేష్, డా. మల్లికార్జున ప్రభృతులు తమతమ రచనలలో కొన్ని ముక్తకములు కవితా గానము చేసి సభ్యుల హర్షధ్వానాలు పొందారు. (స్వ. వి)

ఆంధ్ర పచిత్ర వారపత్రిక చదవండి!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు నోటీసు

1971 సంవత్సరమునకు గోదావరి పరిధిలు కృష్ణా పదులనుండి పేపర్‌కార్డ్స్ పైన సేకరించి, పరవరా చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తిగలవారిలు డిపార్టుమెంటుకు మరియు ప్రమాణపత్రాలు పత్రాలకు ఏ రోజున సరవరా చేయుగలిగింది తెలియవలెను. పేర్లను సేకరణ కేంద్రమునకు ఎమ్. ఒ. ఆర్ చేత తెలియపర్చవలెను. పిన్నకైన పోస్టీకి పదులకుండి పైన సేకరణకు అనుమతి యివ్వబడును. సేకరణ గురించిన వివరములకు వారు అసిస్టెంట్ డైరెక్టర్స్ ఆఫ్ ఫిషరీస్, రాజమండ్రి, ఏలూరు, ఖమ్మం, విజయవాడ, తెనాలి, కరీంనగర్, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, విజాపూబాద్‌వారిని సంప్రదించవచ్చును.

టెండర్లను డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్, హైదరాబాద్ వారికి 11—6—71 తేదీలోపు అందునట్లు పంపవలెను. వాటిని డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ వారు 14—6—71 సా. 3 గంటలకు తెరిచెదరు.

దక్షిణ రైల్వే

నోటిఫికేషన్

1971 జూలై 1 వ తేదీ నుండి అన్ని తరగతులకు ప్రయాణ చార్జీలు సవరింపబడనున్నందునను, సవరింపబడిన చార్జీలు స్టేషనుల లక్ష యింటవరకు తెలియజేయకుండుట వలనను, తేది 1—7—1971 నుండి ప్రారంభమగు ప్రయాణమునకు, అన్ని తరగతుల అడ్వాన్సు రిజర్వేషన్ ప్రయాణ టిక్కెట్లను తాత్కాలికముగా ప్రస్తుతము అమలులోనున్న రేట్ల ప్రకారము చార్జీలు వసూలింపబడును. అయితే ప్రయాణీకులు తమ ప్రయాణాన్ని ప్రారంభించుటకు ముందు, వారి వద్ద నుండి ఇదివరకే వసూలు చేయబడిన చార్జీలకున్ను, 1971 జూలై 1 వ తేదీ నుండి అమలు లోనికిరాగల చార్జీలకున్ను మధ్యగల భేదమును చెల్లించవలెను. ప్రయాణ చార్జీలలోని భేదం మొత్తములు ప్రయాణీకులకు వసతులను కల్పించ ఉద్యోగులచే వసూలు చేయబడును. కొత్త టిక్కెట్లు ముద్రించి, జారీ చేయనంత వరకు ప్రస్తుత టిక్కెట్ల మీదనున్న చార్జీలను పీరాలో దిద్ది యివ్వబడును. అవి ఫికారు పూర్తిమైనవి చెల్లగలవి.

Pub 4/1/A/1/110

శ్రేష్ఠమైనది + ధర తక్కువైనది

అమర్‌కోస్

ప్యూర్ గ్లూకోస్ పవుడర్

శ్రేష్ఠ శక్తికి బలమునకు

60, 100 & 450 గ్రా. పాకెట్లు

అమ్‌సా: పో. బా. 316, పద్మమహల్ — 18450, హైదరాబాద్

ఉద్యోగాలు

టెలిఫోన్, టెలిగ్రాఫ్, వైర్‌లెస్ అండ్ రేడియో ఇంజనీరింగ్ శాఖలలో ఉద్యోగాలకు — వివరాలకు 50 పైసలు పంపండి. I.T. TENCHNOLOGY. కాజీపేట్-2

RAJASTHAN STATE LOTTERIES

రోజు వారి డ్రా పలితములు

డ్రా తేది: 5—6—1971

రు. 5,000 డ్రాకై ఒకటి

నం. E 233139

రు. 1000 డ్రాకై పొందిన 4 నెంబర్లు

A 168749 B 127140

C 463916 D 264714

ఎలర సీరీస్‌లోగల పై నెంబర్లకు ఒక్కొక్కటికి రు. 50 వంతున 20 కన్సోలేషన్ డ్రాకై

డైరెక్టర్, స్కూల్ లాటరీస్ & స్టేట్ లాటరీస్, రాజస్థాన్ జైపూర్

దక్షిణ రైల్వే — వేలం నోటీసు

ఉపయోగములేని పెట్రోల్ తుక్కు, లీ—రోలింగ్, యండస్ట్రియల్ మెట్రింగ్ క్యాటిలిలు, నాన్—ఫెర్రస్ మరియు వివిధరకాల తుక్కు, ఖాళీ కెగ్స్, కలపు మరియు సి. సి. తుక్కు, ఉపయోగములేని రోలింగ్ స్టాక్ వగైరా, తేది 14—6—71 ఉ. 9 గంటలకు మెకానికల్ స్టోర్సు డిపో, మైసూరు దక్షిణం వద్దను, తేది 23—6—71 ఉ. 9 గంటలకు మెకానికల్ స్టోర్సు డిపో/గాల్డ్‌రాక్ వద్దను, తేది 28—6—71 ఉ. 9—30 గంటలకు జనరల్ స్టోర్సు డిపో, పెరంబూరువద్దను (కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు, దక్షిణ రైల్వే, మద్రాసు.—23 వారి ఉత్తరాలు చేరకపోతే) చంద్రమణి అండ్ కంపెనీ, ఎక్సర్‌పెంటు ఆర్డర్సు, 117, ఆర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు—1 (ఫోన్ నెం. 21276) వారిచే వేలం ద్వారా విక్రయింపబడును.

డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సప్లయిస్ & డిస్పోజల్స్

న్యూఢిల్లీ.

టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన స్టోర్సు కొనుగోలు చేసి తీసుకొనివెళ్ళుటకు టెండర్లు కోరబడుచున్నవి.

క్ర. నెం.	టెండరు నెం.	ప్రదేశము	స్టోర్సు	టెండర్లు తెరచు తేది	ఆఫర్లు అమలులో వుండు గడువు తేది
1.	DGS&D/SVH/VH/ 506770&771/21	ఒ.టి.జి. పటాన్‌కోట	లారీ 3 టన్ 4X2 ఎం. ఎం. బి 40 నెంబర్లు	2.7.71	2.9.71
2.	DGS&D/SVH/VH/ 506578 /25	పి. ఒ. డి జెపొన్నైదింగ్	IV7/AMK IMA588 AP5 బ్రూన్స్‌విజన్ అసెంబ్లీమోడల్స్: NR 3 4to9 131 నెంబర్లు	14.7.71	14.9.71
3.	DGS&D/SVH/VH —డిటో— 506480/25	—డిటో—	LV/7/FD BB 4210 E గెవ్ (రియర్ ఆక్సిల్ డ్రైవింగ్) మోడల్స్: స్టాండర్డ్ నన్‌మెన్షనల్ ట్రక్—365 నెంబర్లు	21.7.71	21.9.71
4.	DGS&D/SVH/VH/ 506744/756 25	—డిటో—	ఎం. టి. స్పేర్స్	28.7.71	1.10.

పొడుగు గింజ ప్రత్తి ఉత్పత్తిలో రైతుల చిక్కులు

సదస్సు ఏర్పాటు అవసరంపై మంత్రి వివరణ

నెల్లూరు, జూన్ 7 : చేనేత పరిశ్రమ నష్టాలు, అవసరాలు పూర్తిగా తీర్చడానికి రు 20 కోట్లు విలువచేసే ఒక లక్ష టన్నుల పీలలకు పైగా ప్రత్తి అవసరమనీ, పొడుగు గింజ ప్రత్తి ఉత్పత్తిలో రైతులు కొన్ని చిక్కులను ఎదుర్కోవలసివస్తున్నదనీ రాష్ట్ర చేనేత పరిశ్రమ, సహకార చక్కెర ఫ్యాక్టరీల శాఖ మంత్రి శ్రీ అనగాని భగవంతరావు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్తి ఉత్పత్తిపై ఒక సదస్సును ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతయినా ఉన్నదని ఆయన చెప్పారు.

కనీస ధర ఇచ్చే హామీతో ఉంటే పొడుగు గింజ ప్రత్తి పండించడంతో స్థానిక రైతులు చూపుతున్న ఆసక్తికి మంత్రి హర్షం తెలిపారు. ఈ విషయాన్ని గురించి ప్రత్తి ఉత్పత్తిపై జరిపే సదస్సులో చర్చించవచ్చు అన్నారు.

నెల్లూరు సహకార నూలుమిల్లులో 60 నుంచి 120 నెంబర్ల వరకు ఉత్పత్తి చేయడానికి అవసరమైన సప్లయ్ ప్రత్తిని నెల్లూరుజిల్లాలోనే ఉత్పత్తి చేయవచ్చు అన్నారు.

ప్రత్తి పంటదారులకు సహాయం చేసే అవకాశాలను గురించి వ్యవసాయశాఖ, స్టేట్ బ్యాంకు అధికారులతోను, స్థానిక నూలుమిల్లు ప్రతినిధులతోను మంత్రి చర్చించారు. (స్వ. వి.)

—:o:—

కరుణానిధికి కంగ్రాజ్యులేషన్

మద్రాసు, జూన్ 7 : తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధికి కండ్లకు సంబంధించిన శస్త్రచికిత్సపై వ్యాధి ఏర్పడింది.

ఈ కంటిజబ్బు మూలంగా, నిన్న సాయంకాలం తాము ప్రారంభోత్సవం జరుపవలసి ఉన్న అఖిలభారత ఆర్. ఎం. ఎస్. క్లబ్ III ఉద్యోగుల యూనియన్ III వ మహాసభ కార్యక్రమాన్ని అలవర్చడ్డ చేసి కోవలసి వచ్చింది.

ఒరిస్సా కొత్త కాంగ్రెస్ వ్యవహారాలు

పరిశీలనకు ప్రతినిధిని పంపాలని సంజీవయ్యకు విజ్ఞప్తి

కటక్, జూన్ 7 : రాష్ట్రంలో పార్టీ వ్యవహారాలను స్వయంగా పరిశీలించే నిమిత్తం ఒక ఉన్నత స్థాయి ప్రతినిధి ఒరిస్సాకు పంపించాలని ఉత్కళ ప్రదేశ్ యువజన కాంగ్రెస్ కొత్త కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్యకు విజ్ఞప్తి చేసింది.

యువజన కాంగ్రెస్ విన్న ఇక్కడ ఒక తీర్మానాన్ని ఆమోదిస్తూ, అధిష్టాన వర్గం ప్రతినిధి పరిశీలన అనంతరం అవసరమయితే ప్రదేశ్ కొత్త కాంగ్రెసు సంఘానికి కొత్త కన్వీనర్‌ను నియమించాలని కోరింది.

గత ఎన్నికలలో వోడిపోయిన రాజకీయ నాయకులకు ముఖ్యమయిన పదవులను ఇవ్వడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను యువజన కాంగ్రెసు మరో తీర్మానంలో ఖండించింది.

పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర సంఘ భవనం : స్థలానికై ప్రభుత్వానికి విజ్ఞప్తి

విజయవాడ, జూన్ 7 : ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల కార్యవర్గం నిన్న ఇక్కడ సంఘాధ్యక్షుడు శ్రీ ఎస్. వెంకటాచలం అధ్యక్షతనసమావేశమైంది. రాష్ట్ర సంఘ కార్యాలయ భవనానికి స్థలాన్ని విజయవాడ పురపాలక సరిహద్దులలో ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. ఈ సమావేశానికి లెంగాణాలోని అన్ని జిల్లాల ప్రతినిధులు హాజరయ్యారు.

కార్యదర్శి శ్రీ కె. జి. జి. ప్రసాద్ వందన సమర్పణ చేశారు.

సర్వోదయనాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయన్ వాటికన్‌సిటీలో ఇటీవల శ్రీ పోప్‌పాల్‌ను దర్శించారు.

బంగ్లా శరణార్థులకు తక్కువ మొత్తంలో విదేశీ సహాయం

ఫకుద్దీన్ ప్రకటన

లక్నో, జూన్ 7 : భారీ సంఖ్యలో తరలి వచ్చిన బంగ్లాదేశ్ శరణార్థులు సృష్టించిన సమస్యలో పోలిస్తే విదేశాల నుండి అందిన సహాయం అతితక్కువ అని కేంద్ర ఆహార మంత్రి శ్రీ ఫకుద్దీన్ అలీ అహ్మద్ నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

శరణార్థులందరూ తమతమ ప్రాంతాలకు తిరిగి వెళ్లాలని భారత్ కోరుతున్నది. అయితే బంగ్లాదేశ్‌లో మామూలు పరిస్థితి ఏర్పడితేనే గాని తిరిగి వెళ్లవలసిందిగా వారికి వచ్చి చెప్పటం కుదరదు అని ఉత్తరప్రదేశ్‌లో ప్రెస్ క్లబ్ వారు చేసిన సన్మానంలో ప్రసంగిస్తూ శ్రీ అహ్మద్ అన్నారు.

—:o:—

బంగ్లా శరణార్థులకు భారత్ సహాయం

బంగ్లాదేశ్ మైత్రీ సభ హర్షం

లక్నో, జూన్ 7 : పాకిస్తాన్ సైన్యం చేతులలో హింసాకాండ నుండి తప్పించుకొన్నవానికి భారత్‌కు పారిపోయి వచ్చిన లక్షలాది బంగ్లాదేశీయులకు ఆశ్రయం యివ్వటానికి భారత ప్రభుత్వం చేస్తున్న కృషి పట్ల, నిన్న ఇక్కడ జరిగిన బంగ్లాదేశ్ మైత్రీ జాతీయ మహాసభ వారు హర్షం ప్రకటించారు.

శరణార్థులు తిరిగి తమతమ గృహాలకు వెళ్లటానికి వీలుగా బంగ్లాదేశ్‌లో శాంతి భద్రతలను నెలకొల్పాలని యీ సభ కోరింది.

బంగ్లాదేశ్‌లో బెంగాలీలు, బెంగాలీయేతరులను హత్య చేయటం సాగించినందుననే పాకిస్తాన్ సైన్యం జోక్యం చేసుకొనవలసి వచ్చిందని పాకిస్తాన్ చేస్తున్న ప్రచారాన్ని నమ్మవె సూనవలదని సభవారు ప్రజలను కోరారు.

—:o:—

వాషింగ్టన్, జూన్ 7 : శ్రీ జయప్రకాశ్ నారాయన్ నిన్న లండన్‌నుంచి ఇక్కడకు వచ్చారు. ఆయన వాషింగ్టన్‌లో నాలుగు రోజులు వుండి అమెరికా ప్రభుత్వాధికారులతోను, పార్లమెంటు సభ్యులతోను, మేధావులతోను బంగ్లాదేశ్ సమస్యపై సంభాషణలు జరుపుతారు.

తూర్పుబెంగాల్ పోరు పెద్దయుద్ధం కావచ్చు

పోప్‌పాల్ హెచ్చరిక: శాంతి పునరుద్ధరణకు విజ్ఞప్తి

వాటికన్ సిటీ జూన్ 7 :

తూర్పుబెంగాల్‌లో సంఘర్షణ పెద్ద యుద్ధంగా పరిణమించవచ్చునని పోప్ పాల్ నిన్న హెచ్చరించారు.

ప్రజల ప్రత్యేక పరిస్థితులు పరిగణనలోకి వచ్చే విధంగా శాంతి పునరుద్ధరణ జరగాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పాకిస్తాన్, భారతదేశాల మధ్య శత్రుచర్యలు ప్రారంభం కావచ్చుననే హెచ్చరిక పోప్ వ్యాఖ్యలో ధ్వనిస్తున్నదని వాటికన్ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

పోప్ సెయింట్‌పీటర్‌బాసిలికాలో వారం వారం ఇచ్చే దర్శనం నివరలో ఒక ప్రత్యేక ప్రకటనను జారీచేస్తూ ఆసియాలో, ప్రమాదభరితమూ, కొత్తదీ అయిన పోరాటాలను నివారించవలసిన అవశ్యకత ఎంతగానో ఉన్నదని నొక్కి చెప్పారు.

గత ఏడాది గంగానది వరదలవల్ల అనేక మయిన ఇక్కట్లు పాలయిన తూర్పుబెంగాల్ ప్రజలకు తిరిగి బాధలు సంభవించడం పట్ల పోప్ తన విచారాన్ని వ్యక్తం చేశారు.

గత నవంబరులో తాను దూరప్రాచ్య దేశాలకు వెడుతూ మధ్యలో ఢాకాలో ఆగి వరద బాధితులకు సంఘీభావాన్ని తెలియపరిచానని ఆయన అన్నారు.

కొద్ది మాసాల తరువాత పాకిస్తాన్ తూర్పు ప్రాంతం మరింత తీవ్రమైన కల్లోలానికి గురి అయిందని, కనీవినీ ఎరుగని రీతిలో అంతర్యుద్ధం సంభవించినదని ఆయన చెప్పారు.

ఇప్పుడు రెండు అంశాల గురించి నష్టాపోయులు పట్టించుకోవలసి ఉన్నదని ఆయన చెప్పారు.

దేశం నుంచి పారిపోయిన ఇరవై, ముప్పై లక్షలమంది తూర్పుబెంగాల్ కాందిశీకులు కడు దయనీయ పరిస్థితి ఈ అంశాలలో ఒకటని ఆయన అన్నారు.

తమ దేశంలోనే ఉండిపోయి విషమ పరిస్థితిలో నివసిస్తున్న ప్రజలకు సంబంధించిన విషయం రెండవదని ఆయన పేర్కొన్నారు.

బందరులో పోలీసు కాన్‌స్టేబుల్ సస్పెన్షన్

బాలిక అపహరణ అభియోగంపై

బందరు, జూన్ 7 : ఇక్కడి టౌన్‌స్టాండ్ సమీపంలో గురువారం నాడు ఆరేళ్ల బాలికను ఎత్తుకు పోయాడన్న ఆరోపణపై స్థానిక చిలకలపూడి పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబిల్ సేక్ బరీద్‌ను సస్పెండ్ చేశారు. ఈ కాన్‌స్టేబిల్ కనిపించడం లేదని తెలుస్తోంది.

నెలకు 200 మంది సభ్యులతో అనుమతి లేకుండా లాటరీ స్కీమును నిర్వహిస్తున్న ఒక స్థానిక దుకాణంపై యీ మధ్య రాబర్ట్ సన్ పోలీస్ సబ్‌స్పెక్టర్ సమాయంలో ఇన్‌స్పెక్టర్ శ్రీ శంకరరావు దాడి చేశారు. ఈ స్కీములో ఇంతవరకు రు 13808 సేకరించినట్లు తెలుస్తోంది. (స్వ. వి)

స్టెయిన్‌లెస్ స్టీలు రేకుల స్వాధీనం

సుల్తాన్ బజారు పోలీసు స్పెషల్ బృందంవారు బొంబాయికి అక్రమంగా తరలించ యత్నించిన రు 40 వేల విలువ గల స్టెయిన్‌లెస్ స్టీలు రేకులను స్వాధీనపరచుకున్నారు.

ఇన్‌స్పెక్టర్ శ్రీ లక్ష్మారెడ్డి కూడా ఆ స్వాధీన పరచుకున్న బృందంలో ఉన్నారు.

బొంబాయికి చెందిన భండారీ అనే వ్యక్తి ఆ రేకులను బొంబాయికి తరలించడానికి ఒక లారీ కోసం యత్నించడం ప్రత్యేక పోలీసు బృందం వారు కనుగొన్నారు. ఆ రేకుల తరలించడానికి భండారీకి పర్మిట్ లేదు.

పల్లంగ్రామస్తులచే 5 ఎకరాలభూమి రు 50 వేలు విలువసామగ్రి విరాళం

రక్షిత మంచినీటి సరఫరా పథకానికై

కాకినాడ, జూన్ 7 : రాజోలు తాలూకాలో అక్కచవరం వద్ద శంకర్‌గుప్తం మురుగుకాల్వపై నిర్మిస్తున్న వంతెనను పంచాయితీరాజ్య శాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి నిన్న పరిశీలించారు. ఈ వంతెనను రు. 1.7 లక్షల ఖర్చుతో నిర్మిస్తున్నారు.

దేవిలో నీటిని నిలువజేసే చెరువు నిర్మాణానికి, రు 2 లక్షల ఖర్చుతో అమలు చేయదలచిన రక్షిత మంచినీటి సరఫరా పథకానికి అవసరమయ్యే ఇతర పనుల నిమిత్తం బరు ఎకరాల స్థలాన్ని, రు 50 వేల విలువగల సామగ్రిని ప్రజలు విరాళంగా ఇచ్చిన వల్లం గ్రామానికి మంత్రి మొన్న వెళ్లారు. అమలాపురం తాలూకాలో పల్లంవారిపాలెంవద్ద కాలువపై నిర్మించిన కాలిబాట వంతెనను మంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ వంతెనను రు 40వేల ఖర్చుతో 39 రోజుల రికార్డు వ్యవధిలో నిర్మించారు.

నుమ్మిడివరంలో సమితి కార్యాలయానికి మంత్రి శంకుస్థాపన చేశారు. అక్కడ ఒక సబ్ ట్రెజరీకి కూడా ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ సభకు ట్రెజరీ డైరెక్టర్ శ్రీ జి. మేడ్ భోజరయ్యారు.

నుమ్మిడివరం సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. బి. చిరంజీవిబాబు, మాజీ శాసన సభ్యుడు శ్రీ పల్లా వెంకట్రావు మంత్రికి స్వాగతం చెప్పారు.

యానాం సమీపంలోని భైరం గ్రామంలో బిర్లాపరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీ వి. వి. సుబ్బారావు ఆ గ్రామంలో జాలర్లకు నిర్మించదలచిన రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని మంత్రికి వివరించారు. ఈ పథకానికి రు 2 లక్షలు ఖర్చు అవుతుంది.

మంత్రి నిన్న హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. (స్వ. వి)

—:o:—

సన్నకారు రైతుల అభివృద్ధి పథకం

దక్షిణాదిన పనిచేస్తున్న తీరుతెన్నుల పరిశీలన

హైదరాబాదు, జూన్ 7 : ఆంధ్రప్రదేశ్, మైసూరు, తమిళనాడు దక్షిణ ప్రాంతంలో సన్నకారు రైతుల అభివృద్ధి పథకం ప్రగతిని చర్చించడానికి మైసూరులో జూన్ 10 నుండి మూడు రోజులు గోష్ఠి జరుగుతుంది.

పథకం అమలులో ఎదురయ్యే చిక్కులను పరిశీలిస్తారు. పథకాల వ్యయితగతిని అమలు పరచడానికి కొన్ని కొత్త మార్గాలు గల సాధకాలను పరిశీలిస్తారు.

గ్రామీణ కార్యక్రమాలకు చెందిన శ్రీ వి. కె. శ్రీనివాస్, నల్గొండ ప్రాజెక్టు అధికారి శ్రీ ప్రసాద్, కడప, శ్రీకాకుళం, నల్గొండ కలెక్టర్లు ఆ గోష్ఠిలో ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యం వహిస్తారు.

కేంద్ర ప్రభుత్వం ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతినిధులు హాజరు కాగలరని తెలుస్తున్నది.

వివిధ రాష్ట్రాలకు బంగ్లా శరణార్థుల తరలింపు

— శ్రీ మధోక్ విమర్శ

చండీఘర్, జూన్ 6 : బంగ్లా శరణార్థులను దేశంలో వివిధ ప్రాంతాలకు తరలించటం వలన పరిస్థితిని క్లిష్టతరం చేయటమే కాగలదని జనసంఘం నాయకుడు శ్రీ బాలరాజ మధోక్ నేడు ప్రకటించారు.

శరణార్థులను తరలింపును ఆయన వ్యతిరేకిస్తూ ఈ తరలింపు వలన సమస్య పరిష్కారం కాజాలదని అన్నారు.

విలేఖరుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ బంగ్లాదేశ్‌ను గుర్తించటమొక్కటే పరిష్కార మార్గమనీ బంగ్లాదేశ్‌ను గుర్తించి వీరిని వారి వారి గృహాలకు తిరిగి పంపిస్తేటానికి వీలవుతుందనీ శ్రీ మధోక్ అన్నారు.

బంగ్లాదేశ్ శరణార్థులల ఎవరన్నా స్వదేశానికి తిరిగివెళ్లటానికి ఇష్టపడకపోతే వారిని అతి తక్కువ జనాభాగల జమ్ము, కాశ్మీర్ పునరావాస సౌకర్యాలు కల్పించాలని కూడా ఆయన అన్నారు.

—:o:—

నక్సలైట్ నాయకుని నిరాహారదీక్ష

గుణపూర్, జూన్ 7 : ఒరిస్సాలోని ప్రముఖ నక్సలైట్ నాయకుడు శ్రీ భువన్ మోహన్ పట్నాయక్ మే నెల 15వ తేదీ నుండి జైలులో నిరవధికనిరాహారదీక్ష సాగిస్తున్నారు. ఈయనతో పాటు మరో ఎనిమిది మంది నక్సలైట్ ఖైదీలు కూడా నిరాహారదీక్ష జరుపుతున్నారు. తమకు మావో సాహిత్యం అందజేయాలనీ, మొదటి తరగతి ఇవ్వాలనీ వీరు కోరుతున్నారు. శ్రీ పట్నాయక్‌ను చూడడానికి శ్రీమతి పట్నాయక్‌కు అధికారులు యీ మధ్య అనుమతి ఇవ్వలేదు.

ముక్కుచూచి జాతకం

ఆర్. శ్రీనివాసరావు పరిశోధనా ఫలితం లయన్సు క్లబ్ సదస్సు

విజయవాడ, జూన్ 7 : ముక్కు చూచి జాతకంచెప్పగల శాస్త్రీయ విజ్ఞానంలో అనేకం సంవత్సరాలుగా పరిశోధన చేస్తున్న శ్రీ ఆర్. శ్రీనివాసరావు (నెల్లూరు) నిన్న సాయంత్రం ఇక్కడ హోటల్ నటరాజులో జరిగిన విజయవాడ లయన్సు క్లబ్ సమావేశంలో తమ పరిశోధనలను వివరించారు.

ఒకని అరచేయి అతని జాతకం చెప్ప గలిగినప్పుడు, ముక్కు మాత్రం ఎందుకు చెప్పలేదు ? అని ప్రశ్నికు ముక్కుకు అరచేతికి చాలా దగ్గర సామ్యం వుందని కేవలం ముఖం చూచి జాతకం చెప్ప గలిగినట్లు ముక్కు చూచి కూడా చెప్పవచ్చని శ్రీ నివాసరావు స్పష్టం చేశారు.

ఈ విషయంపైన తమ పరిశోధన వివరాలన్నిటిని 1976 లో గ్రంథస్థం చేస్తున్నామని ఆయన ప్రకటించారు. సభలో ఒకరు తమ ముక్కుచూచి తాము ఏ వృత్తిలో వున్నామో చెప్పవలసిందిగా కోరగా ఆయన సరిగానే సమాధానం చెప్పారు.

ఈ సభకు క్లబ్ అధ్యక్షులు శ్రీ డి. ఆర్. కె. మూర్తి అధ్యక్షత వహించారు. శ్రీ మూర్తి జోన్ చేర్మన్‌గా జిల్లా గవర్నర్ చేత విధులు మింపబడ్డారని కార్యదర్శి శ్రీ వి. ఎన్. ఆర్. శాస్త్రి ప్రకటించారు.

శ్రీ భ్రూరావు క్లబ్ పతాకప్రతిజ్ఞా పాఠాన్ని చదివారు. శ్రీ కె. చిరంజీవిరావు ముఖ్య అతిథి డాక్టరు నారాయణరావును పరిచయం చేశారు. వి. ఎన్. ఆర్. శాస్త్రి ముక్కుశాస్త్ర పరిశోధకులు శ్రీ ఆర్. శ్రీనివాసరావును పరిచయం చేశారు.

తరువాత అసిస్టెంట్ పాల కమిషనరు డాక్టరు వి. నారాయణరావు ఆస్ట్రేలియా దేశంలోని పచ్చిక బయళ్లను గురించి అక్కడి ఆవులు, గేదెలు, మేకల గురించి ప్రసంగించి చివరిలో ఫిలిం ప్రదర్శనం ద్వారా వివరించారు.

శ్రీ వి. ఎన్. ఆర్. శాస్త్రి వందన సమర్పణ చేశారు.

న్యూఢిల్లీ, జూన్ 7: యూహ్యాఖాన్ కోరిన సహాయాన్ని ఇవ్వరాదని అమెరికా, బ్రిటన్ లకు లండన్‌లోని గార్డియన్ పత్రిక నిన్న సంపాదకీయంలో విజ్ఞప్తి చేసింది.

ఎట్నా అగ్నిపర్వతం తిరిగి ప్రమాదకరంగా పరిణమించే స్థితి

కెటానియా, (సిసిలీ), జూన్ 7 — ఒక వారం రోజుల పాటు ఎట్నా పంచలనం లేకుండా ప్రమాద రహితంగా ఉన్న ఎట్నా అగ్నిపర్వతం తిరిగి నీచ్చ గట్టిగా ధ్వనించటం ప్రారంభించింది. పర్వత పాదువులలోని గ్రామాలలో ఉండే ప్రజలు భయకంపితులవుతున్నారు.

అందరూ ఇదిమాట!
కిశోరకుమారకి జై!!
హేమమాలిని భరతీ బాగుంది
HOUSEFULL కతక్కుల్లు!!
కాని పూర్ణకిరపశ్రమ,
రివిజీ కారణంగా ఈచిత్రం
విజయవాడ, వైజాగ్‌లలో
ఇంకా 3 గ జలు మాత్రమే.
ఆంసూర్జ్ ముస్కాన్
ఈస్ట్‌మన్ కలర్
అందరూ చూడండి!
ఇది కాజాజీ

సింహాన్ని సింహంలాంటి మగవాళ్లను ఒక ఆడది చీమల్లా నలిపేస్తోంది! ఎలాగ? ఎందుకు? చూడండి!
రివాల్వర్ రాణి
NAVRANG పూర్ణిమలత

పరిచయం ముంతాజ్‌లాంటి వధువు కావలెను!
కలకత్తాలోని ఒక హిందీ దినపత్రికలో ఒక కోటీశ్వరుని కుమారుడు తీరేమీరేసప్పేలోగల ముంతాజ్‌లాంటి భార్య కావాలి! అని ఒక ప్రకటనయి వచ్చింది! ఎందుకో? చూడండి
తీరేమీరేసప్పే

పవిత్రబంధం
వరోజు

మీరు సైకిలు, కుట్టుమిషను, రేడియో, ఇనుప బీరువా, సోఫా, ఫాను లేక మరేదైనా ఎసుపు కావాలనుకొంటున్నారా? ఖరీదంతయూ ఒక్కసారి కట్టలేరా? ప్రతి నెలా రు. 25 లు కట్టగలరా?
వివరాలకు వ్రాయండి:
విజయ ఏజన్సీస్.
కైకలూరు, కృష్ణా జిల్లా.

దక్షిణ మధ్య రైల్వే
(మొబైల్ కెయిమ్) ఆఫీసు

దక్షిణమధ్యరైల్వే మొబైల్ క్లెయిమ్స్‌ఆఫీసు నందిగామ గూడ్సుషెడ్డువద్ద 10-6-1971 తేదీన ఉ. 10 గం. నుండి మ. 1 గం. వరకు తిరిగి మ. 2 నుండి సా. 5 గం. వరకు పనిచేయగలదు. పై స్టేషనుకు బుక్‌చేయబడిన గూడ్సు మరియు పార్సెళ్ల తాలూకు రు. 1000లు వరకు నష్ట పరిహారం కోరుతూ దాఖలైన అవిష్కృతంగా ఉన్న క్లెయిములను పై తెలిపిన తేదీలో మొబైల్ క్లెయిమ్స్ ఆఫీసు పరిష్కరించును.

క్రొత్త క్లెయిములు విషయమై ఉత్తరములను ఉ. 10 గం. నుండి మ. 1 గం. వరకు తిరిగి మ. 2 గం. నుండి సా. 3-30 గంటల వరకు స్వీకరించెదరు.

చీఫ్ కమ్మర్షియల్ పరింటెండెంట్,
సికింద్రాబాద్.

Pub 110/71—72

దక్షిణ మధ్య రైల్వే
టెండరు నోటీసు నెం. 206

ఈ క్రింద వివరించిన పనులకు 3—7—71 తేదీ మ. 3 గంటల వరకు సీలువేసిన టెండర్లు ఈ క్రింది సంతకపుదారునిచే తెరువబడును.

వ. నెం	పని పేరు	సుమారు పరిమాణము	సుమారు విలువ	ధరావతు.
1.	విజయవాడ డివిజను యొక్క బెజవాడ — వాల్తేరు సెక్షన్ మీద ఒక్కపోలు— పామర్రుపోట స్టేషన్ల మధ్య కి.మీ 611/8 నుండి 622 వరకు అప్‌లైన్ త్రాకు పొడువులో 40 ఎంఎం గేజిగల గట్టి మట్టిపైన రాతిపరచను సరిపరాచేసి, ప్రోగులుకట్టుట.(ఒకటిమాత్రం)	ఘ. మీ 2180	రు. 48000	రు. 1200

టెండరు ఫారములు ఖరీదు రు. 10 (తిరిగి యివ్వబడదు) లను చీఫ్ క్యాషియర్, సికింద్రాబాద్ లేక డివిజనల్ ఎస్ క్యాషియర్, విజయవాడ లేక దక్షిణ మధ్యరైల్వే మీదుగ స్టేషను మాస్టరుకైనను కొట్టించి, పరిపూర్ణ పరిచిన రసీదును, టెండరు ఫారములకొరకు దాఖలుపర్చు అభ్యర్థనకు జతపర్చి ఈ క్రింది సంతకపుదారుని ఆఫీసులో దాఖలుచేసి 1—7—71 వరకు టెండరు ఫారములు పంపబడును. టెండరు ఫారములు 28—6—71 తర్వాత పోస్టులో పంపరు.

టెండరు ఫారములు జారీ చేయుటకు ఆఖరుతేది.... 1—7—71సా. 5 గం.
ధరావతు చెల్లించుటకు ఆఖరుతేది .... 2—7—71 సా. 3 గం.
టెండర్ల దాఖలు చేయుటకు ఆఖరు తేది .... 3—7—71 సా. 3 గం.
టెండర్ల తెరుచుటకుతేది .... 3—7—71 సా. 3—30 గం.

డివిజనల్ సూపరింటెండెంట్ (వర్క్స్)
విజయవాడ.

pub 113/71—72

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar Vijaya-wada-3. Editor S. Sambhu Prasad. Phone: Vijayawada, 5667 & 5226.

దిగుబడి నధికం జేసే గ్రోమోర్ కాంప్లెక్స్ ఎరువులు వాడితే, అధిక లాభాలు ఖాయం.
ఎక్కువ పోషక పదార్థాలున్న గ్రోమోర్ కాంప్లెక్స్ ఎరువులు అన్ని రకాల పైర్లకు బాగా పనికొస్తాయి, ఎందుకనంటే :
■ వాటిలో నత్రజని అమోనియా రూపంలో ఉంటుంది. ■ వాటిలో ఉన్న భాస్వరాన్లం పూర్తిగా నీటిలో కరుగుతుంది. ■ అవి గుళ్ళు గుళ్ళుగా ఉండటం వల్ల అన్ని విధాలా అనువైనవి,
గ్రోమోర్ వాడటం వల్ల పంట దిగుబడి ఎట్లా పెరిగేది దేశం అంతటా వేలకు వేల రైతులు తెలుసుకున్నారు. మీరు కూడా గ్రోమోర్ వాడి లాభాలు సంపాదించండి !

గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 28-28-0 గ్రోమోర్ యస్.పి.కె. 22-22-11
గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 20-20-0 గ్రోమోర్ యూరియా 46-0-0

మీకు కావలసిన గ్రోమోర్ ఎరువులు మీకు దగ్గరలో నున్న స్ట్రారి వారి ఎరువుల డిస్ట్రిబ్యూటర్ల వద్ద కొనండి.

చేనుకు చేవ రైతుకు రొఖ్ఖం— గ్రోమోర్
గోరమాండల్ ఫెర్టిలైజర్స్
AIYARS-CF 158 TL-AP